


# నల్లగొండ సత్యనిష్ఠ

నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి భువనగిరి

18 మంగళవారం ఆగస్టు 2026 పేజీలు: 3


## వీధి లైట్లో అమర్చాలని సచివాలయం సిబ్బందికి వినతి



**విఆర్ పురం-సత్యనిష్ఠ**

పోలవరం జిల్లా విఆర్ పురం మండలం చిన్న మట్ట పల్లి గ్రామంలో వీధి లైట్లో అమర్చాలని టీడీపీ మండల కార్యదర్శి సోడే జోగారావు మండల నాయకులు పండా రాత్యయ్య సోమవారం సచివాలయం సిబ్బంది వెల్పర్ అసిస్టెంట్ పైదా లక్ష్మి వినతి పత్రం సమర్పించారు సోడే జోగారావు మాట్లడుతూ అధికారులకు వీధి లైట్లో అమర్చాలని చేపిన పట్టిచుకోవడం లేదని అధికారులు తక్షణమే స్పందించి గ్రామంలో వీధి లైట్లో అమర్చాలని కోరారు

## అంబేద్కర్ అభయహస్తం అమలుకై ఉద్యమిద్దాం

- **చలో కోదాడ బహిరంగ సభను విజయవంతం చేద్దాం**
- **బాణాల అబ్రహాం రాష్ట్ర కార్యదర్శి,**



**కోదాడ - ఆగస్టు 17 (సత్యన్నిష్ట)** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఇచ్చిన అంబేద్కర్ అభయ హస్తం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న కోదాడలో ఏమ్మార్పిస్ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వ హించనున్నారు దీనికి సంబంధించిన కరపత్రాలను ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ రాష్ట్ర అధ్యక్షులు కేదాస్ మోహన్ మాదిగ ఆదేశాల మేరకు కాగిత రామచంద్రపురం సిరిపురం నడిగూడెం గ్రామాల్లో పంపిణీ చేసిన అనంతరం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 25న (ఈ నెల) మధ్యాహ్నం ఒంటి గంటకు కోదాడ పట్టణంలోని వర్తక సంఘం ప్రాంగణంలో సభ జరుగుతుందని పేర్కొన్నారు. సభకు మాదిగలు, దళితులు, విద్యార్థులు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు తరలి రావాలని పిలుపునిచ్చారు. గత 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు పోరాడారని, వర్గీకరణ సాధించినప్పటికీ దళితుల సంక్షేమానికి సంబంధించిన హామీలు పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం పథకాన్ని అమలు చేసి దళిత కుటుంబా లకు ఆర్థిక భరోసా కల్పించాలని కోరారు. అంబేద్కర్ అభయహస్తం కింద రూ.12 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, దళితులకు ఉన్నటువంటి అసైన్డ్ ల్యాండ్స్ కు అమ్ముకునే హక్కు కల్పిస్తామని ప్రభుత్వం చేవెళ్ల ఎస్సీల డిక్లరేషన్ లో హామీ ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలి. భూమి లేని ఎస్సీ కుటుంబాలకు భూమి, విద్యార్థు లకు మెరుగైన విద్యా సౌకర్యా లు, ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ లు, విదేశీ విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలం లో గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం తో పాటు దళితుల సమస్యలను పరిష్క రించాలని కోరారు. హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే దళితుల హక్కుల కోసం ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అబ్రహం హెచ్చ రించారు. బహిరంగ సభ ను విజయ వంతం చేసేందుకు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్గూరి హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి బాణాల అబ్రహం మాట్లాడారు

## భారత్ పెట్రోలియం ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభం



- **ప్రారంభించిన, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**

**కోదాడ-ఆగస్టు 17 (సత్యనిష్ట)**

ద్వారకుంట సమీపంలోని 65వ నంబర్ జాతీయ రహదారిపై నూతనంగా ఏర్పాటు చేసిన భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ది తెలంగాణ ఎగ్జిట్ ఫిల్లింగ్ స్టేషన్ ను సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ జాతీయ రహదారిపై వెళ్లే వాహనదారులకు, ప్రయాణికు లకు ఈ ఫిల్లింగ్ స్టేషన్ ద్వారా నాణ్యమైన ఇంధనం, సేవలు అందుబాటు లోకి రావడం అభినంద నీయమన్నారు. వినియోగదారు లకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీపీసీఎల్ స్టేట్ హెడ్ టోనేష్ కె చతుర్వేది, టెరిటోరియల్ మేనేజర్ సుధీర్ కనల, సేల్స్ ఆఫీసర్ గుడిసె తేజ్‌దీప్ రెడ్డి, ఇంజనీరింగ్ ఆఫీసర్ ఆదిత్య యాదవ్, డీలర్ లాం రాజీవ్, మున్సిపల్ చైర్మన్ ఎర్నెని కుసుమ వెంకటరత్నం బాబు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు, డాక్టర్ రామారావు, సర్పంచ్ పాలకి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



అడ్డగూడూరులో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ దుస్తులు ధరించి బోనం ఎత్తుకొని ఇంటి నుండి బయలుదేరుతున్న యువతి (ఫోటో గౌస్)

## సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటు చెయ్యాలి

- **ముస్లిం మైనార్టీ నాయకులు నిరాహార దీక్ష**

**సూర్యాపేట (సత్యనిష్ఠ స్టేట్ బ్యూరో గౌస్)** సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటు చేయాలంటూ నిరాహార దీక్ష కొనసాగుతోంది సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్ష ఆదివారం మూడో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, న్యాయవాది ఎండీ ఖాలిద్ అహ్మద్ ఆధ్వర్యంలో ముస్లిం మైనార్టీ నాయకులు దీక్షా శిబిరానికి చేరుకుని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ మార్గం ఏర్పాటు చేయడం వల్ల ప్రాంతీయ




అభివృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు, ప్రజల రవాణా సౌకర్యాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ డిమాండ్‌పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీక్షలో పలువురు ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు ప్రజలు పాల్గొని తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ కలీముద్దీన్, ఎస్.కే. సాజిద్, ముఫ్తీ అస్రార్. హాఫిజ్ ఆసిఫ్, హాఫిజ్ జావిద్, హాఫిజ్ రౌఫ్ పాల్గొన్నారు. మౌలానా యూనుస్, హాఫిజ్ రహ్మాన్. హాఫిజ్ సమీఉర్ రహ్మాన్ .హాఫిజ్ బాసిత్, జమాల్ .మునీర్, కాంగ్రెస్ నాయకులు ఎం.డి. అయ్యూబ్ ఖాన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిప్పర్తిలో ఎస్సై ఇరుగు రవికి అభినందనల వెల్లువ



నల్లగొండ -ఆగస్టు 17 (సత్యనిష్ఠ )

తిప్పర్తి పోలీస్ స్టేషన్‌కు కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై ఇరుగు రవిని స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, పుష్పగుచ్ఛాలతో ఆయనను సత్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా తిప్పర్తి మాజీ ఎంపీటీసీ కిన్నెర అంజి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు కిన్నెర రఘువరన్, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి నల్ల శీను, తిప్పర్తి మేజర్ గ్రామపంచాయతీ 9వ వార్డు సభ్యుడు కిన్నెర రవి పాల్గొన్నారు.

## మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రవీందర్

నలగొండ-ఆగస్టు 17 (సత్యనిష్ట)



తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవీందర్ నియామకం జాతీయ మాలల ఐక్యవేదిక హైదరాబాదులోనీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మాలల ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా అద్దంకి రవీందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ తీర్మానం చేశారు. నియామక పత్రం రాష్ట్ర ఇంచార్జ్ అధ్యక్షులు కరణం కిషోర్ ఉపాధ్యక్షులు ఆవుల సుధీర్ ప్రధాన కార్యదర్శి మంగ శ్రీధర్ చేతుల మీద అందజేశారు. ఈ నియమకానికి సహకరించిన రాష్ట్ర జిల్లా కమిటీ జిల్లా కమిటీ నాయకులకు పేరుపేరునా ధన్యవాదములు ఎస్సీ వర్గీకరణ హద్దు చేయాలని రోస్టర్ పాయింట్ విధానాన్ని తీసివేయాలని అని అన్నారు. దళితులు ఐక్యతగా ఉండి రాజ్యాంగం కోసం పోరాటం చేయాలని వారు అన్నారు.

## నేడు భువనగిరిలో రౌండ్ టేబుల్ సమావేశం

భువనగిరి-ఆగస్టు 17(సత్య నిష్ఠ)

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులు మరియు కాల్వలను పూర్తి చేయాలని, నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలని (మంగళవారం) సుందరయ్య భవన్, భువనగిరిలో " రౌండ్ టేబుల్ సమావేశం " నిర్వహిస్తున్నాము. కావున విలువైన సమయం కేటాయించి రౌండ్ టేబుల్ సమావేశం పాల్గొని మీ విలువైన సూచనలు, సలహాలు ఇవ్వ వలసిందిగా కొరుచున్నాము. కొండమడుగు నర్సింహ్మా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్‌ల అర్హత మరియు అనుభవ సర్టిఫికెట్ నకల్స్ ఇవ్వాలి

- **పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చేల్లం పాండురంగారావు**

మర్రిగూడ-సత్యనిష్ఠ



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా విధులు నిర్వర్తిస్తున్న కొంతమంది ప్రిన్సిపల్స్ నకిలీ సర్టిఫికెట్లతో చలామణి అవుతున్నారని సమాచారంతో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ చైర్మన్ చేల్లం పాండురంగారావు సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపల్ ల అర్హత పత్రాలు మరియు అనుభవం సర్టిఫికెట్ నకల్స్ ఇవ్వాలని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో దరఖాస్తు చేయడం జరిగింది కానీ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదర్శ పాఠశాలకు సంబంధించిన అధికారులు ప్రిన్సిపల్స్ సర్టిఫికెట్స్ ఇవ్వడానికి వీలు కాదని ఇవి గోప్యంగా ఉంచబడతావని తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగింది ఇట్టి విషయంపై మొదటి ఆపిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో అప్పించడం జరిగింది. అయినప్పటికీ సమాచారం రాకపోవడంతో రెండవ ఆపిల్ కూడా రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్ కార్యాలయంలో ఇవ్వడం జరిగింది ఇట్టి విషయాన్ని రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ వారు పరిశీలించి సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం ఇవ్వనందున 22 8 2026 నా డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదర్శ పాఠశాలల అధికారిని సమాచార హక్కు చట్టం కమిషనర్ కోర్ట్ హాల్ కు హాజరుకావాలని సమాచార శాఖ కమిషనర్ వారిని ఆదేశించడం జరిగినది కాబట్టి రాష్ట్రంలో ఏ శాఖలో అయినా నకిలీ పత్రాలతో కానీ అభివృద్ధి నిధుల విషయంలో అవినీతి కానీ మిగతా ఏ విషయాలైనా సమాచార హక్కు చట్టం ప్రకారం ఇవ్వాల్సిందేనని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు అన్నారు కొన్ని ఆదర్శ పాఠశాలలో విద్యా వాలంటీర్ల నియామకంలో కూడా సరియైన విద్యా అర్హత పత్రాలను లేకున్నా వారిని చేర్చుకొని మమా అనిపించే పరిస్థితి దాపరించింది కాబట్టి సమాచార హక్కు చట్టాన్ని నిర్వీర్యం చేయకుండా అధికారులు సక్రమంగా నిర్వర్తించాలని రాష్ట్ర ఆదర్శ పాఠశాలల అర్హత పత్రాల విషయంలో స్పందించి చర్యలు చేపడుతున్నందుకు తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ కి పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కృతజ్ఞతలు తెలిపారు మేము చేసిన దరఖాస్తు వల్ల నకిలీ పత్రాలు సమర్పించిన వారికి తప్ప మిగతా వారికి ఎవరికీ అన్యాయం జరగదని విద్యాభివృద్ధి కోసం విద్యావ్యవస్థలో జరుగుతున్న లోటుపాట్లను వెలికితీయడం కోసమే ఈ ప్రయత్నం చేయడం జరిగిందని పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు తెలిపారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి

- **జిల్లా కలెక్టర్ కి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ ఆధ్వర్యంలో వినతి పత్రం**

నల్లగొండ--ఆగస్టు 17 ( సత్య నిష్ట)



11 కోట్ల పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల సంక్షేమ హాస్టల్స్ మెస్ ఛార్జీలు విడుదల చేయాలి ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ కట్టెల శివకుమార్ మాట్లాడుతూ పై విషయాను సారం తమరికి తెలియజేయునది ఏమనగా రాష్ట్రంలో సుమారు 50 లక్షల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల కాకపోవడం వల్ల ఉన్నత విద్యకు దూరం కావడం జరుగుతుంది బహుజన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద బిడ్డలు ఎంతోమంది ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 2020 .2021 సంవత్సరాల నుండి ఇప్పటివరకు విడుదల కాకపోవడం వలన విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుంది కావున రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ బకాయిలు వెంటనే విడుదల చేసి విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించేందుకు దోహదపడాలని కోరుచున్నాము ఇంటర్ చదువుకున్న విద్యార్థులకు ఎప్పటినుండో 5000 స్కాలర్షిప్స్ ఇస్తున్నారు దానిని పదివేల రూపాయలకు ఇచ్చే విధంగా పెంచాలి ఎంబీఏ ఎంఎస్సీ విద్యార్థులకు ఎలా అయితే పూర్తి ఫీజును చెల్లిస్తున్నారు అదేవిధంగా ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు ఎమ్మెస్సీ ఏం కం .ఎంఏ. తైతా పీజీ కోర్సులకు ప్రభుత్వమే పూర్తి ఫీజు చెల్లించాలి యూనివర్సిటీలో సెల్ ఫైనాన్స్ కోర్సుల్లో చదివి విద్యార్థులకు పూర్తి ఫీజును ప్రభుత్వం చెల్లించాలని విజ్ఞప్తి చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్ సుమిత్ రత్నం రాష్ట కమిటీ సభ్యులు పేరేజి సోల్మన్ రాజ్ సల్మాన్ వంటపాక నగేష్ బోడ్డు గణేష్ పోలే నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో బీసీలను లెక్కించకుండా మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

- **బిజెపి బీసీ వ్యతిరేక వైఖరి బయటపడింది**
- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ ఆగ్రహం**

హైదరాబాద్ -- ఆగష్టు 27 ( సత్య నిష్ట)

రెండవ దఫా జరిగే జన గణనలో బీసీ కులాలను లెక్కిస్తామని పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించి, ప్రస్తుతం బీసీల ఊసే లేకుండా దేశంలోని 80 కోట్ల మంది బీసీలను బిజేపి ప్రభుత్వం మోసం చేసిందని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి 2025 తేదీనాడు ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో ఈసారి జరిగే జాతీ జన గణనలో బీసీ కులగణనను చేపడతామని నిర్ణయించి, ఆగస్టు 14 తేదీన కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ లో 40 ప్రశ్నలు విడుదల చేసిందని, అందులో మీరు ఎస్సీ నా ఎస్టీ నా అడిగారు గానీ ఓబీసీనా? అని అందులో ఏ కులం అని అడగలేదని, ఓబీసీ జాబితా ప్రకటించకుండా, ప్రతి కులానికి ఒక యూనిక్ నెంబర్ కేటాయించకుండా బీసీ కులాల లెక్కలు ఏ విధంగా తీస్తుందో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిజెపి బీసీల వ్యతిరేక వైఖరి బయటపడిందన్నారు.

## బహుజన విప్లవ వీరుడు శ్రీ శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలిరండి

- **బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్ - ఆగష్టు 17( సత్య నిష్ట)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న యోధుడి విగ్రహావిష్కరణ రేపు అనగా ఈనెల 18వ తారీఖు(మంగళవారం) నాడు ఆయన జయంతి సందర్భంగా హైదరాబాద్ నడిబొడ్డున ఉన్న తెలంగాణ సెక్రెటరేట్ ముందు, అమరవీరుల స్థూపం పక్కనే విగ్రహావిష్కరణ జరుగును.కావున కుల మతాలకు అతీతంగా ఆ బహుజన చక్రవర్తి యొక్క విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై బహుజనుల సత్తా నిరూపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు.

## బుచ్చమ్మకు నివాళులు అర్పించిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**నల్లగొండ -ఆగస్టు 17(సత్య నిష్ట):** ప్రముఖ వ్యాపారవేత్త ఆమంచి రాజలింగం అమ్మ ఆమంచి బుచ్చమ్మ పార్ధివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యామ దయాకర్ , గోపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

## కూనవరం గ్రామాభివృద్ధి నిధుల కుంభకోణంపై చర్యలు తప్పవు

- **జిల్లా కలెక్టర్‌కు జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ నోటీస్**
- **అక్రమార్కులపై చర్యలు తీసుకునే వరకు ఉద్యమం ఆగదు**
- **కుంజ శ్రీను డిమాండ్**

**విఆర్ పురం-సత్య నిష్ఠ**

పోలవరం జిల్లా కూనవరం గ్రామ పంచాయతీ పరిధిలో గిరిజనుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కోసం కేటాయించిన నిధుల నుండి భారీ ఎత్తున నిధులను స్వాహా చేసి దుర్వినియోగం చేసిన దానిపై గత విచారణలో రూ. 25,54,258/-ల అవినీతి జరిగినట్లు బయటపడింది. భారీ నిధుల దుర్వినియోగానికి పాల్పడిన అక్రమార్కులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేసి, తిన్నది కక్కేదాకా వదిలిపెట్టేది లేదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ తీవ్ర స్థాయిలో హెచ్చరించింది. ఈ మేరకు పోలవరం జిల్లా కలెక్టర్ గారికి రంపచోడవరం పి జి ఆర్ ఎస్ లో స్పందన ద్వారా ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం సమర్పించారు. కూనవరం పంచాయతీలో జరిగిన ఈ భారీ ఆర్థిక అక్రమాలు మరియు నిధుల మళ్లింపు కుంభకోణాన్ని మొదటగా




ఆదివాసీ సంక్షేమ పరిషత్ పోరాటాల ద్వారానే బయటకు తీసుకొచ్చామని, ఎన్నో పోరాటాలు మరియు విచారణల అనంతరం అధికారికంగా ఈ దోపిడీ నిజమని తేలిందని స్పష్టం చేశారు. అయితే, నిధుల దిగమింగిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోకుండా, అధికారులతో కుమ్మక్కై కేవలం తాత్కాలిక సర్పంచ్ చెక్ పవర్ రద్దుతో సరిపెట్టి నామమాత్రంగా చర్యలు తీసుకోవడం వెనుక పెద్ద ఎత్తున అవినీతి దాగి ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాధనాన్ని పక్కదారి పట్టించిన వారి నుంచి రికవరీ చేయకుండా, పోలీసు కేసు (ఎఫ్ ఐ ఆర్) నమోదు చేయకుండా కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ ని ఆశ్రయించింది. పరిషత్ వేసిన పిటిషన్‌పై తక్షణమే స్పందించిన జాతీయ జాతీయ తెగల కమిషన్(ఎన్సీఎస్టీ), రాజ్యాంగంలోని ఆర్టికల్ 38కా కింద చట్టబద్ధమైన అధికారాలను ఉపయోగిస్తూ జిల్లా కలెక్టర్‌కు నేరుగా నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను మాట్లాడుతూ.. జాతీయ కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు 30 రోజుల్లోగా సమగ్ర యాక్షన్ టేక్ రిపోర్ట్ సమర్పించాల్సి ఉందని, లేనిపక్షంలో కలెక్టర్‌పైనే కమిషన్ సమన్లు జారీ చేసే అవకాశముందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నిద్రమత్తు వదిలి, మాజీ ఇన్-ఛార్జ్ సర్పంచ్ ఎం. నాగ సత్య హేమంత్ గాంధీ మరియు ఆయనకు సహకరించిన పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ చట్టం, బిఎన్ఎస్ కింద క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రెవెన్యూ రికవరీ యాక్ట్ కింద బాధ్యుల ఆస్తులను జప్తు చేసి లూటీ చేసిన ప్రతి రూపాయిని రికవరీ చేయాలని, 2022 నుంచి 2025 వరకు జరిగిన నిధులపై పూర్తిస్థాయి ఆడిట్ నిర్వహించాలని తేల్చిచెప్పారు. ఆదివాసి హక్కులను, నిధులను దోచుకున్న అక్రమార్కులను చట్టం ముందు నిలబెట్టే వరకు మా పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

# చిన్నారులకు అండగా నిలబడండి

**సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య పిలుపు**





**నల్లగొండ-ఆగస్టు 17(సత్యనిష్ట)**

సామాజిక ఉద్యమకారుడు, ఔరవాణి గ్రామ కాంటెస్టెడ్ సర్పంచ్ అభ్యర్థి ముప్పిడి మారయ్య స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 15 మరియు జనవరి 26 సందర్భంగా గ్రామంలోని ఖుషి బడి విద్యార్థులకు తన వంతు సహాయంగా ఒక్కో విద్యార్థికి ఒక పుస్తకం, ఒక పెన్ను అందజేస్తూ విద్యకు ప్రోత్సాహం ఇస్తున్నారు. అలాగే వికలాంగులకు కూడా తనకు చేతనైన మేర ఆర్థిక సహాయం అందిస్తూ మానవత్వాన్ని చాటుతున్నారు. ఇటీవల 2026 ఆగస్టు 1న, ఔరవాణి గ్రామానికి చెందిన గుర్రమ్మ రాజేశ్వరి అకాల మరణం చెందగా, ఆమె భర్త రాజశేఖర్, తండ్రి శివరాత్రి మల్లేష్ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. చిన్న వయసులో ఉన్న ముగ్గురు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ముప్పిడి మారయ్య వారి కుటుంబానికి ఆర్థిక చేయూత అందించారు. పెద్ద కుమార్తె రిషికకు రూ.1,000, చిన్న కుమార్తె స్వీటీకు రూ.1,000, కుమారుడికి రూ.500 చొప్పున సహాయం చేశారు. ఈ కుటుంబానికి గ్రామ పెద్దలు, దాతలు కూడా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించారు. గ్రామ ఉపసర్పంచ్ శివరాత్రి వెంకన్న రూ.10,000, గౌరవ అధ్యక్షుడు వెంకటేష్ రూ.10,000, వడ్డెరి సంఘం సభ్యులు ఓర్సు వెంకన్న రూ.5,000, ఓర్సు పురుషోత్తం రూ.5,000, శివరాత్రి రమేష్ రూ.5,000, ఓర్సు నరేష్ రూ.3,000, ఓర్సు వెంకన్న రూ.2,000, ఓర్సు రమేష్ రూ.2,000, ఓర్సు మహేష్ రూ.2,000, ఓర్సు రామకృష్ణ రూ.2,000, రాములు రూ.1,000, కల్లూరి మహేష్ రూ.1,000 చొప్పున సహాయం చేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ముప్పిడి మారయ్య మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న చిన్నారుల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేర సహాయం చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో సంపన్నులు ఎంతో మంది ఉన్నప్పటికీ, దాతృత్వం చూపేవారు చాలా తక్కువ మంది మాత్రమే ఉన్నారని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, అల్లూరి సీతారామరాజు, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం, మదర్ తెరిసా వంటి మహనీయుల సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని పేదలకు అండగా నిలవాలని కోరారు. సంపద శాశ్వతం కాదని, మనిషి వెళ్లేటప్పుడు ఏమీ వెంట తీసుకెళ్లలేడని, అందువల్ల తమకు చేతనైనంత మేర పేదలకు, అనాథలకు, ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం నిజమైన మానవత్వమని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా కూలీలు, రైతులు, సాధారణ ప్రజలే ఎక్కువగా దానధర్మాలు చేస్తుంటారని, అందరూ అలాంటి సేవాభావాన్ని అలవరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కుటుంబానికి సహాయం చేయదలచిన దాతలు చిన్నారుల తాత శివరాత్రి మల్లేష్ను 9704955101 నంబర్‌లో సంప్రదించి ఫోన్‌పే ద్వారా విరాళం అందజేయవచ్చని తెలిపారు.